# కొలువుదీరిన కొత్తసార్లు..

- జాయినింగ్ ప్రొసీడింగ్స్ అందజేత
- చక్కటి విద్యాబోధన చేయాలని సూచన
- కొంత మేర ఉపాధ్యాయుల కొరత తీరింది



పరిగి: నూతన ఉపాధ్యాయులకు జాయినింగ్ ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎంఈవో గోపాల్



కొడంగల్: ఎంఈవో కార్యాలయంలో విధుల్లో చేరుతున్న నూతన ఉపాధ్యాయులు.



తాండూరు రూరల్: నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్‌ను అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

పరిగి, అక్టోబర్ 16: డీఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులకు బుధవారం పరిగి మండల విద్యాధికారి ఎం.గోపాల్ జాయినింగ్ ప్రొసీడింగ్స్ అందజేశారు. పరిగి మండలానికి నూతనంగా ఇరువురు ఎస్‌జీటీలు, ఒక స్కూల్ అసిస్టెంట్, ఒక పీఈటీ ఉపాధ్యాయులను కేటాయించగా ఈ మేరకు బుధవారం ముగ్గురు ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారు. వారికి ప్రొసీడింగ్స్ అందజేసిన ఎంఈవో చక్కటి విద్యాబోధనతో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణకుమారి, మోయిజ్‌ఖాన్, ఎంఆర్‌సీ సిబ్బంది శ్రీశైలం, చంద్రశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

**కొడంగల్:** నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో ఎంఈవోల సమక్షంలో కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. కొడంగల్ మండల పరిధిలో మొత్తం 31 మంది ఉపాధ్యాయులు నియమితులు కాగా ప్రాథమిక పాఠశాలలకు 28 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముగ్గురు చొప్పున ఎంఈవో రాంరెడ్డి ఆధ్వర్యంలో విధుల్లో చేరి వారి వారి స్థానాలకు తరలి వెళ్లారు. మరి కొంత మంది ఉపాధ్యాయులు మండలానికి రావాల్సి ఉందని ఎంఈవో తెలిపారు. అదేవిధంగా బొంరాస్‌పేట మండల పరిధిలో ఎస్‌జీటీలు 17, స్కూల్ అసిస్టెంట్‌లు 9మంది నియామకం కాగా మొత్తంగా విధుల్లో చేరినట్లు ఎంఈవో హరిలాల్ తెలిపారు. దుద్యాల మండల పరిధిలో 5 మంది ఎస్‌జీటీలు, 10 మంది స్కూల్ అసిస్టెంట్‌లు, 1 స్పెషల్ ఎడ్యుకేషన్ మొత్తంగా 16 మంది కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు ఎంపీవో విజయభాస్కర్‌రావు తెలిపారు. అదేవిధంగా దౌల్తాబాద్ మండల పరిధిలో 27 మంది ఎస్‌టీజీలు నియమించగా 26 మంది విధుల్లో చేరగా, ఒకరు చేరాల్సి ఉంది. స్కూల్ అసిస్టెంట్‌లు 7 మంది నియమించబడగా 7 మంది విధుల్లో చేరినట్లు ఎంఈవో వెంకటస్వామి తెలిపారు.

**బంట్వారం(కోట్‌పల్లి):** కోట్‌పల్లి మండలానికి నలుగురు కొత్త టీచర్లు వచ్చినట్లు ఎంఈవో చంద్రప్ప తెలియజేశారు. ఇందులో ఒకరు స్కూల్ అసిస్టెంట్ కాగా, ముగ్గురు ఎస్‌జీటీలు ఉన్నారు. కోట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్ కు ఒక స్కూల్ అసిస్టెంట్ విదుల్లో చేరగా, ఎన్నారం, కంకణాళపల్లి, ఇందోల్ పాఠశాలలో ఒక్కొక్కరు ఎస్‌జీటీలు విధుల్లో చేరారు. బంట్వారం మండలానికి మొత్తం ఏడుగురు నూతనంగా టీచర్లు రాగా, బంట్వారం జడ్పీహెచ్‌ఎస్‌లో ఇద్దరు ఎస్ఏలు, సల్బత్తాపూర్ ఒక ఎస్ఏ విధుల్లో చేరారు. అదే విధంగా తొరుమామిడి(ఉర్దూ) ఒకరు ఎస్‌జీటీ, మద్వాపూర్, బస్వపూర్, రొంపల్లి పాఠశాలలో ఒక్కొక్కరు చొప్పున ఎస్‌జీటీలు విధుల్లో చేరినట్లు ఎంఈవో వెంకటేశ్వర్‌రావు తెలియజేశారు.

**పెద్దేముల్:** నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు అంకిత భావంతో పని చేయాలని పెద్దేముల్ మండల ఎంఈవో నర్సింగ్ రావు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో జాయినింగ్ రిపోర్టులను స్వీకరించి వారికి కేటాయించిన పాఠశాలలకు సంబంధించి నియామకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో నర్సింగ్‌రావు మాట్లాడుతూ నూతనంగా మండలానికి 19 మంది ఉపాధ్యాయులు రావడంతో కొంత మేర ఉపాధ్యాయుల కొరత తీరిందన్నారు. ఎస్జీటీ విభాగంలో 17 మందిని, ఎస్ఏ (సోషల్)-1, లాంగ్వేజ్ పండిట్-1 మొత్తం 19 మంది నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలం నుంచి మొత్తం 15 మందిని రిలీవ్ చేయాల్సి ఉండగా అందులో 13 మంది రిలీవ్ అయి ఇతర మండలాలకు వెళ్లగా, ఇద్దరు పెద్దేముల్ మండలంలోనే ఇతర పాఠశాలలకు వెళ్లారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు రాజేశ్, అనిల్, ఎమ్మార్సీ కోఆర్డినేటర్ కృష్ణ, సీఆర్పీలు రఘు, సుధీర్, వెంకటేశ్, నర్సింహులు పాల్గొన్నారు.



పెద్దేముల్: పాఠశాలలను కేటాయిస్తూ నియామకపత్రాలను అందిస్తున్న మండల ఎంఈవో నర్సింగ్ రావు

**ధారూరు:** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, క్రమశిక్షణతో కూడిన మంచి విద్యను విద్యార్థులకు అందిస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ధారూరు మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ధారూరు మండలానికి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి సన్మానం చేశారు. సర్వీస్ రిజిస్టర్‌లను ధారూరు మండల పీఆర్‌టీయూ శాఖ తరుపున అందజేశారు. నూతనంగా నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మల్లేశం, తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మురళీకృష్ణ, ఎబ్బనూరు ప్రాథమిక పాఠశాలకు సాయితేజ ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు.

**తాండూరు రూరల్:** నూతన ఉపాధ్యాయులుగా పోస్టింగ్ పొందిన ఉపాధ్యాయులను తాండూరు మండలం పీఆర్టీయూ శాఖ ఉపాధ్యాయ బృందం బుధవారం స్వాగతం పలికింది. మండల శాఖ అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర పీఆర్టీయూ నాయకులు రాంనర్సింహారెడ్డి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



ధారూరు: నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్‌ను అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొడంగల్, అక్టోబర్ 16: బొంరాస్‌పేట మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మేనేజర్ శ్యాంసుంధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ ధర రూ. 2300లతో పాటు సన్నరకానికి రూ.500ల బోనస్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కొడంగల్ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ దేవదత్తుతో పాటు వెంకట్‌రాములుగౌడ్, రాంచంద్రరెడ్డి, నర్సింములు, అంబయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు పొందడం బాధ్యతగా గుర్తించాలి




వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతన్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, అక్టోబర్ 16: ఓటు హక్కు పొందడం బాధ్యతగా గుర్తించి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై ఆల్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారు తప్పక ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ఓటరు జాబితాను సవరించుకునే విధంగా ఆయా పార్టీల నాయకులు తోడ్పడాలని తెలిపారు. వారి వారి పరిధిలోని వార్డుల్లో ఓటర్లు అవగాహన కల్పించి ఓటరు జాబితాలో సవరణలు, తీసివేతలు, మార్పులు చేర్పులు, కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడం, అడ్రస్ మార్పు వంటి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు రమేశ్‌బాబు, ఫయాం, సంతోష్, చంద్రప్పలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కులకచర్ల, అక్టోబర్ 16 : మండల పరిధిలోని పెద్ద అంతారం గ్రామంలో ఆంజ నేయస్వామి దేవాలయంలో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాం దాస్‌నాయక్, కులకచర్ల, చౌడాపూర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సేరి రాంరెడ్డి, సత్తినేని సుధాకర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, సాయన్న, జనార్ధన్‌రెడ్డి, మొగులయ్య, పరిగి బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, సురేందర్‌కుమార్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోటీపరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు

వికారాబాద్, అక్టోబర్ 16: ఈనెల 20వ తేదీ ఆదివారం టెట్ , డీఎస్సీ పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు రమణ, స్రవంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు వైజాగ్ కు చెందిన సైకాలజీ మాస్టర్ శివపల్లి హాజరవుతున్నట్లు జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. శివరాం నగర్ కాలనీలోని హనుమాన్ టెంపుల్ ఆలయం పక్కన గల హాల్లో ఉదయం 9:30గంటల నుంచి ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు వారు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నవంబర్ నెలలో టెట్ నోటిఫికేషన్ అదేవిధంగా ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తున్నట్లు జాబ్ క్యాలెండర్‌లో వెల్లడించారని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తమ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని ఆకాంక్షతో రాష్ట్రంలోని అగ్రశ్రేణి అధ్యాపక బృందంతో ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9441022571 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థుల హాజరు వందశాతం ఉండాలి



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న మండల ఎంఈవో నర్సింగ్ రావు

పెద్దేముల్, అక్టోబర్ 16: పాఠశాలలకు వంద శాతం విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించాలని పెద్దేముల్ మండల ఎంఈవో నర్సింగ్‌రావు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, దళితవాడ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెద్దేముల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రతా చర్యలు పాటిస్తూ నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు అన్నపూర్ణ, రవికాంత్‌రెడ్డి, సీఆర్పీ నర్సింహులు, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.



తాండూరు రూరల్, అక్టోబర్ 16 : తాండూరు మండలం, చిట్టిఘనాపూర్‌లోని పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్లేట్లు పంపిణీ చేశారు. స్వర్గీయ నాగప్ప జ్ఞాపకార్థం రవి పటేల్ పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సి రెడ్డి, శివప్ప, నర్సింహులు, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మహేందర్‌రెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 16 : మోమిన్‌పేట మండలం చీమలదరి గ్రామానికి చెందిన నరోత్తం రెడ్డి సోదరుని కుమారుడు సంతోష్ రెడ్డి ఇటీవల హఠాన్మరణానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న శాసనమండలి చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మోమిన్‌పేట మండలంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతోష్ రెడ్డి ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని ఆకాంక్షించారు. సంతోష్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా నిలుస్తామని చెప్పారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అడ్రస్ మారిన వారి పేర్లను తొలగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేష్

బషీరాబాద్, అక్టోబర్ 16 : ఓటర్ లిస్టులో అడ్రస్ మారినా, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని తహసీల్దార్ వెంకటేష్ సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోల, సూపర్‌వైజర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్వో రిజిస్టర్‌ను నవీకరించాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి అడ్రస్ మారిన వారి పేర్లను ఓటర్ లిస్టులోంచి తొలగించాలన్నారు. అలాగే చనిపోయిన వారి పేర్లు కూడా తీసివేయాలని తెలిపారు. తప్పులు లేకుండా ఓటర్ లిస్టును రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్వోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంతో ఉచిత రక్త పరీక్షలు



తాండూరు, అక్టోబర్16: తాండూరు పట్టణంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సీఎస్సీ ద్వారా కార్మికులకు బుధవారం ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ కో ఆర్డినేటర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు దాదాపు 250 మంది కార్మికులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. నేడూ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పాత పాఠశాల భవనం కూల్చివేతకు అనుమతి ఇవ్వండి

పెద్దేముల్, అక్టోబర్ 16 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల పాత భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున కూల్చివేయడానికి అనుమతి ఇవ్వాలని మండల ఎంపీడీవో జర్నప్పకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సి.రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డిలు బుధవారం లిఖిత పూర్వకంగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి కొంతకాలంగా భవనం పెచ్చులు ఊడి కింద పడుతున్నదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా చర్చించామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులం క్షణ క్షణం భయం భయంగా గడుపుతున్నామన్నారు. వీలైనంత త్వరగా శిథిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనాన్ని కూల్చివేయడానికి అనుమతిని ఇవ్వాలని కోరారు.

## పాలియేటివ్ కేర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తాండూరు, అక్టోబర్16: బాధితులు పాలియేటివ్ కేర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. రవీంద్ర యాదవ్ అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు పండ్లు పంచిపెట్టారు. అనంతరం పాలేటివ్ కేర్ సేవలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్యాన్సర్, పక్షవాతం, నరాల వ్యాధిగ్రస్తులు హైదరాబాద్‌కు వెళ్లకుండా జిల్లా పరిధిలోనే పాలేటివ్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నాయన్నారు.

## విద్యుత్ షాక్‌తో నీటిపారుదలశాఖ ఉద్యోగి మృతి

ధారూరు, అక్టోబరు 16: మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు సమీపంలోని నాగసముందర్ గ్రామ సమీపంలో కల్వర్టు కొద్ది దూరంలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్(45) ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా గత సంవత్సరం నుంచి పని చేస్తున్నాడు.
బుధవారం మధ్యాహ్నం కోట్‌పల్లి ప్రాజెక్టు ఆధునీకరణ గురించి పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఇరిగేషన్ శాఖ అధి కారులతో కలిసి సర్వే చేస్తుండగా నాగసముందర్ గ్రామ సమీపంలో కల్వర్టు కొద్ది దూరంలో ప్రాజెకు కాలువ వద్ద ప్రమాదవశాత్తు పైన కరెంటు వైర్లకి తగలడంతో షాక్ తగిలి పడిపో యాడు. వెంటనే ధారూరులో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండ డంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు

మర్పల్లి, అక్టోబర్ 16: వ్యక్తి అదృశ్యమైన ఘటన మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో జరిగింది. బుధవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పంచలింగాల్ గ్రామానికి చెందిన సోమారపు శంకరయ్య (61) మంగళవారం ఉదయం పని నిమిత్తం పొలానికి వెళ్లాడు.. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా.. తాను ధరించిన దుస్తులు తప్ప శంకరయ్య కనిపించలేదు.. దాంతో చుట్టూ పక్కల వెతికినా జాడ లేదు. దీంతో మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శంకరయ్య ఆచూకీ తెలిస్తే 8897941882 నంబరుకు సమాచారం అందించాలని కోరారు..

## సీపీఎం మహాసభలు విజయవంతం చేయాలి



జిల్లా మూడవ మహాసభల కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

పరిగి, అక్టోబర్ 16: ఈనెల 19, 20 తేదీల్లో తాండూరులో జరుగనున్న సీపీఎం వికారాబాద్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య కోరారు. ఈ మేరకు బుధవారం పరిగిలో మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం మహాసభలు రెండు రోజులపాటు జరుగుతాయని, మొదటి రోజు ర్యాలీ, భారీ బహిరంగసభ, రెండవ రోజు 200 మంది ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగసభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారన్నారు. సభలలో జిల్లాలోని కార్మిక, రైతాంగ, వ్యవసాయ, ప్రజల స్థితిగతులపై చర్చించి జిల్లా అభివృద్ధి కోసం, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి పోరాటాలు రూపొందించాలనే అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్తయ్య, రఘురాం, శేఖర్, అశోక్, వెంకటయ్య, ప్రభు, శ్రీనివాస్, ఆనంద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు పాదయాత్రగా అయ్యప్ప భక్తులు



పరిగి, అక్టోబర్ 16 : అయ్యప్పస్వామి మాలధారణ చేసిన భక్తులు పరిగి నుంచి శబరిమలకు పాదయాత్రగా బుధవారం బయలుదేరి వెళ్లారు. పరిగి పట్టణానికి చెందిన ముకుంద కిష్టయ్య గురుస్వామి, పర్శమోని రమేశ్ గురుస్వామి, జానమోళ్ల శేఖర్, ఆంజనేయులు, ఎం. భరత్ కుమార్ స్వాములతోపాటు నస్కల్ గ్రామానికి చెందిన 13 మంది అయ్యప్పస్వామి మాల ధారణ భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. పరిగిలోని బహార్‌పేట్ హనుమాన్ మందిర్‌లో ఇరుముడులు కట్టుకొని పాదయాత్ర ప్రారంభించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



పెద్దేముల్, అక్టోబర్ 16 : మండల పరిధిలోని అడికిచెర్ల గ్రామంలో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో వికారాబాద్ శ్రీ మహావీర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సింహులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మహిపాల్, అంజి, బాబుసింగ్, శివ రాం, సంజీవ్, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

వికారాబాద్, అక్టోబర్ 16 : సెంట్రింగ్ పని చేస్తూ బిల్డింగ్‌పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ పట్టణంలో జరిగింది. కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వడ్డే ఆశోక్ పటాన్‌చెరు నుంచి వికారాబాద్‌కు వచ్చి సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవించేవాడు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి చౌరస్తా వద్ద బిల్డింగ్ లో సెంట్రింగ్ పనులు చేస్తూ కిందపడి మృతి చెందాడు. మృతుడికి భార్య సుజాత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-III, AT HYDERABAD**
**CC No. 39 of 2024**
**BETWEEN:**
Vedmala Raja Shekhar Reddy ...Complainant
AND
M/s. Bombay Duck Dining Company Pvt. Ltd. & 2 Ors. ...Opp. Parties
To
M/s. Revolution Craftbrews Pvt. Ltd., D.No. 4-62/2, Sy.No. 235, Vattinagulapally Village, Ranga Reddy District-500 075 (O.P.No. 3).
Take notice that CC No. 39/2024 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission-III, Hyderabad stands for your appearance on 08-11-2024. You are requested to enter appearance either in person or through an Advocate at 10.30 AM on 08-11-2024 before Hon'ble District Consumer Disputes Redressal Commission-III, 5th Floor Chandravihar Complex, Nampally, M.J.Market Road, Hyderabad, failing which take notice that the Hon'ble Commission may dispose of the complaint without any further notice to you.
(BY THE ORDERS OF THE HON'BLE DISTRICT COMMISSION)
**Sd/- Counsel for Complainant**
**V. GOURI SANKARA RAO,** Advocate
Villa No. 4, Panchavati,
H.No. 8-2-293/15/B/4, Rd. 14,
Banjara Hills, Hyderabad-34,
**Cell: 9440960339.**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R.DISTRICT : AT : CHEVELLA**
**O.S.No. 455 of 2023**
**Between:**
Yalala Venkat Reddy ...Plaintiff
And
M/s. S&T Farms & others ...Defendants
To
**D-3:** Jilakarra Mallesh, S/o. Somaiah, R/o. Shabad Village & Mandal, R.R.District.
**D-4:** Banda Narasimha, S/o. Bandaiah, R/o. Shabad Village & Mandal, R.R.District.
Take notice that the plaintiff filed the above suit for Perpetual injunction and rectification of revenue records against you and others in respect of the agricultural land in Sy.No. 67/EE/2, admeasuring Ac. 0-10 gts., situated at Shabad Village and Mandal, Ranga Reddy District. The above suit is posted to 29-10-2024. You are hereby directed to appear before the Hon'ble Court on the said date at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
//BY ORDER OF THE COURT//
**G.USHA RANI,** Advocate,
G-8, CSR Estates, Plot No. 42,
HUDA Complex, Saroornagar,
R.R.District-35.
Counsel for the Plaintiff

**REPLY TO PUBLIC NOTICE**
**Published on 11-10-2024**
**R.R. DISTRICT, NAMASTE TELANGANA**
In pursuance of the contents in public notice published on 11-10-2024 in NAMASTE TELANGANA (R.R. District Edition) Telugu Daily News Paper; my client Sri K. Bagavan Das, R/o. Pulivendula, YSR Kadapa District is stating that he has already published public notice on 23-08-2023 related to the open lands available in Survey Nos. 1270, 1271, 1272, 1274, 1275, 1276, 1281 and 1282 comprising Ac.98-35gts located at Nandigoam Village and Mandal, R.R. District duly projecting all the facts along with helm of affairs of Sri Nitish Harwalkar who is habituated to sell the subject property to various innocent buyers including my client (date of sale on 09-06-2008) by suppressing the prevailing facts. Further my client has also wrote a letter to the president; Confederation Indian SC & ST Entrepreneurs, Saifabad, Hyderabad on 20-09-2024 duly mentioning all the facts including not showing of Deed of Document of Subject lands by Late. Sri Gunderao Pamped as was stated in written statement filed in Case No. B/175/2018-ST D1/1511/2021, dt: 07.07.21 of Special Tribunal, Ranga Reddy District, keeping in view of the contents published in Public Notice on 11/10/2024, my client intends to implead in W.P.No. 16625 of 2024 before the Hon'ble High Court, Hyderabad to solve the problem through state Apex Court. Further my client also cautioned the General Public not to entertain Sri Nitish Harwalkar who is habituated to cheat the prospective buyers for the reasons best known to him.
**M/S. NAGARAJ & ASSOCIATES**
(Advocates Firm)
Beside Siri Hospital, Near Saraswathi Vidya Mandir, Darga Road, Pulivendula, Y.S.R. Kadapa District, Pin: 516390.